Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 323 పేజీలు 8 వెల : 5 శనివారం 26 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు



ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ:** పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకునే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటుందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖుస్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖుస్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.



# నమామాత్రపు ధరలకు చెరువులో మట్టి

## రైతులు ఉపయోగించుకోవాలన్న మంత్రి

**విజయవాడ:** రైతుల అవసరాల కోసం చెరువుల్లో పూడిక తీసిన మట్టిని, క్యూబిక్ మీటర్ ఒక్క రూపాయుకే, రైతులకు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం ఇచ్చారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. చెరువుల్లో పూడిక తీయడంతో పాటు రైతుల పంట పొలాలకు సారవంతమైన మట్టి లభిస్తుంది అన్నారు. విజయవాడలోని జలవనరుల క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్ కు ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం. వెంకటేశ్వరరావు, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. గత 6 ఏళ్ళ నుంచి సీఈ స్థాయి నుంచి కింది స్థాయి ఏఈఈ ఉద్యోగుల వరకు ప్రమోషన్స్ కు నోచుకోని, 466 మందికి పదోన్నతులను జలవనరుల శాఖ కల్పించిందని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. అయితే, గత ప్రభుత్వం లష్కర్లకు ఎగ్గొట్టిన ఏడాది జీతం బకాయిల కోసం సుమారు 9 కోట్ల 57 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అలాగే, ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుల్లో పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# శాంతిభద్రతలపై రాజీలేదు



**కాకినాడ:** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమకార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల మంతా సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు-మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు- మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు- చెప్పారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.



2లో..

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం

శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



2లో..

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



2లో..

## శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ

కుటుంబ సభ్యుల రోదనలతో కన్నీరు చిందించిన యోగి



2లో..

## జబులు నింపుకునేందుకే కాళేశ్వరం

వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు

బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్: హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.



భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫీన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

న్యూఢిల్లీ:కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు
ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది. ఏపీ వెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సుప్రీంకోర్టు ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నారో లేదోనని నివేదిక ఇవ్వాలని చెప్పింది. కొల్లేరు సరిహద్దులను పరిశీలించాలి, నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు స్టాండింగ్ కమిటీ- తీర్మానాలను, కొల్లేరు సరిహద్దులపై ఆర్ సుకుమార్ కమిటీ- ఇచ్చిన నివేదికను పరిశీలించి సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సూచించింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టంకు అనుగుణంగా కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం నోటిఫై చేశారా ? కొల్లేరులో ఉన్న ప్రైవేటు భూ యజమానుల హక్కులను ఎలా సెటిల్ చేశారు. 12 వారాల్లోగా సుప్రీంకోర్టులో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## పాక్ పౌరుల జాబితా పంపండి

న్యూఢిల్లీ: ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫొన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు
సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

సిద్దిపేట: వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో
మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం



శ్రీనగర్: పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

## హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం

## ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్: వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీలను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మళ్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని
తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఎన్నిసార్లు అబద్దాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

న్యూఢిల్లీ: కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హాఫీజ్ సయిద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్‌ఈటీ చీఫ్ హాఫీజ్ సయిద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు
నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునదీ జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తన వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. ఇందులో లాంగ్ రేంజ్ దాడులు, శత్రు స్థావరాలపైన దాడుల వంటి వాటిని నిర్వహించాయి. వైమానిక దళాని చెందిన కీలక ఆస్తులు పలు వైమానిక స్థావరాల నుంచి తూర్పు వైపుగా తరలించినట్లు- తెలుస్తోంది. పంజాబ్ అంబాలాలో, పశ్చిమ బెంగాల్ హషిమారాలో వైమానిక దళం రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను మోహరించింది.

## ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

విశాఖపట్టణం: పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన
నిలుస్తుందని ధైర్యం చెప్పారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని, టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

## జబులు నింపుకునేందుకే కాళేశ్వరం

హైదరాబాద్:రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళు ళ.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ



కాన్పూర్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా విహార యాత్రకు వచ్చిన వారికి విషాదమే మిగిలింది. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది ఒకరు. భార్యతో కలిసి శుభం వివాహరయాత్రకు పహల్గామ్‌కు వచ్చి ఉగ్రతూటాలకు బలయ్యారు. శుభంకు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. విహహం జరిగి, ఎంతో మంచి భవిష్యత్ ఉన్న శుభం.. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం ప్రతిఒక్కరినీ కలిచి వేసింది. అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తీవ్ర భావోద్వేనికి గురయ్యారు. కన్నీరు పెట్టు-న్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.ఉగ్రమూకల దాడిలో అమరుడైన శుభం ద్వివేది కుటుంబాన్ని పరామర్శించేందుకు యూపీ సీఎం యోగి వెళ్లారు. సీఎంను చూడగానే శుభం భార్య ఐష్ణయ కన్నీరుమున్నీరుగా విలపించారు. శుభం తండ్రిని ముఖ్యమంత్రి ఓదార్చారు. తప్పుకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శుభం తల్లిదండ్రులకు ఆయన ఒక్కడే సంతానమని, రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే శుభం కుటుంబ సభ్యులకు సీఎం యోగి సానుభూతిని తెలియజేశారు.కాగా.. శుభం ఇంటికి సీఎం యోగా వెళ్లగానే అక్కడ ఒక ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సీఎంను చూడగానే శుభం కుటుంబసభ్యులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శుభం భార్య చెప్పిన మాటలతో ముఖ్యమంత్రి యోగి కూడా చలించిపోయారు. 'ఉగ్రమూకల దాడిలో నా భర్త మరణించాడు.. సార్ మేము ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాం' అంటూ కన్నీరు పెట్టుకుంటూ ఐష్ణయ చెప్పిన మాటలతో యూపీ సీఎం కూడా తనను తాను నియంత్రించుకోలేకపోయారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూపీ సీఎం యోగీ.. శుభం ఇంటి నుంచి కన్నీరు పెట్టుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇక.. శుభం ద్వివేది అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ అధికారికి లాంఛనాలతో నిర్వహించారు. దేవోరి ఘాట్‌లో వేలాది మంది ప్రజలు శుభంకు కన్నీటితో వీడ్కోలు పలికారు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

# పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హాఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశతృవుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్య్ర సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్య్ర సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ- రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది

అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైఫుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాంతం మరచిపోకుండా చేయాలి.

# శ్రీవారి సేవకులకు మరింత మెరుగైన శిక్షణ : టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు

**శ్రీవారి సేవలో వివిధ రంగాల నిపుణుల భాగస్వామ్యం**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 25.**



తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులకు మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అధికారులతో ఆయన సమీక్ష, సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా దక్షిణ భారత దేశం నుంచి శ్రీవారి సేవ చేసేందుకు శ్రీవారి సేవకులు అధిక సంఖ్యలో తిరుమల వస్తున్నారని వారందరికి ప్రణాళికా బద్ధంగా శిక్షణ ఇచ్చి అత్యుత్తమ సేవకులుగా తీర్చి దిద్దేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాక మెడికల్, విద్య, ఇంజనీరింగ్, ఐటీ, క్యాటరింగ్, కల్చరల్, గోసేవ తదితర రంగాల నుండి నిపుణులను శ్రీవారి సేవలో భాగస్వామ్యం చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారి సేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకుగాను ఐటీ అప్లికేషన్ లో అవసరమైన మార్పులు చేయాలన్నారు.ఇప్పటికే మరింత మెరుగైన శ్రీవారి సేవపై శిక్షణ కోసం పుట్టపర్తి, ఈశా పౌండేషన్ , ఆర్ట్ ఆఫ్ లివింగ్ తదితర సంస్థల నుండి అభిప్రాయాలను సేకరించారని, సదరు నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు. శిక్షణలో మెడిటేషన్, యోగా, నైపుణ్యాభివృద్ధి, వైద్య సేవలు, సామర్థ్యాల పెంపు, అభిప్రాయ సేకరణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే శిక్షణ తీసుకున్న సీనియర్ శ్రీవారి సేవకులను మాస్టర్ ట్రైనర్స్ గా తీర్చిదిద్దాలని సూచించారు. శ్రీవారి మహాత్యం, తిరుమల ప్రాముఖ్యత, శ్రీవారి సేవ విధి, విధానాలు, సేవా నిరతి, మరింత నాణ్యమైన సేవలు, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ శిక్షణ జిల్లా స్థాయిలోను, ప్రాంతీయ స్థాయిలలోను, తిరుమలలోను ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, డీన్ శ్రీ అల్లాడి మోహన్, జీఎం ట్రాన్స్ ఫోర్ట్ శ్రీ శేషా రెడ్డి, అన్నదానం ప్రత్యేక అధికారి శ్రీ జీఎల్ ఎన్ శాస్త్రీ, డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర కుమార్, డివైసిఫ్ శ్రీ శ్రీనివాసులు, బర్డ్ వైద్యులు డా. రామమూర్తి, సీఎంవో డా. నర్మద తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం టిడిపి తోనే సాధ్యం.. ఎమ్మెల్యే గిత్త

**దళిత బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు.**

**ఉత్తేజిత ప్రతినిధి.. నందికొట్కూరు: ఏప్రిల్ 25**





దళిత జాతి బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసిన నేపథ్యంలో నందికొట్కూరు ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులు, మాదిగ ఉద్యోగులు ఎమ్మెల్యే జయసూర్య ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు రాష్టంలో వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన సాగించిందన్నారు. దళితులను ఊచ కోత కోసిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదన్నారు. దళితుల సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మల్లించి దోచుకున్నరన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తశుద్ధితో వర్గీకరణ అమలు చేసిన ఘనత చంద్రబాబుకే

దక్కుతుందన్నారు.దళితుల సంక్షేమం టీడీపీ తోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో గోరుకల్లు డ్యామ్ ఈ ఈ శుభ కుమార్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఈ ఈ రాజన్ బాబు, హెచ్ ఎన్ ఎస్ ఎస్ డి ఈ ఈ లు చంద్రశేఖర్, తిమ్మయ్య, జె ఈ ఈ లు వీరమ్మ, మనోహర్,చిన్న రాజా పాల్గొన్నారు.

# డ్రెస్ కోడ్ లేదని ఊడిన యువతి జాబ్..

**ఆమెకు రూ.32 లక్షలు చెల్లించాలని కంపెనీకి ఆదేశాలు**

డ్రెస్ కోడ్ పాటించకపోవడం ఆ యువతి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. స్పోర్ట్ షూ వేసుకెళ్లినందుకు గాను ఆ యువతిని ఆ కంపెనీ ఉద్యోగం నుంచి తొలగించింది. అయితే అందరిలా ఆ యువతి ఆ ఉద్యోగం వదిలేసి.. మరో జాబ్ చూసుకోలేదు. తనను ఉద్యోగం నుంచి అన్యాయంగా తొలగించారని.. న్యాయపోరాటం చేసింది. చివరికి అందులో విజయం సాధించడంతో.. ఆ కంపెనీకి షాక్ తగిలింది. ఆ యువతికి పరిహారం కింద రూ.32 లక్షలు చెల్లించాలని ఉద్యోగ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసింది.

ప్రైవేటు ఉద్యోగాలు అంటే ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు పోతాయో తెలియదు. మనకు నచ్చకపోయినా, కంపెనీకి నచ్చకపోయినా.. ఉద్యోగం పోయేది మనదే. ఇది అందరు ప్రైవేటు ఉద్యోగులకు తెలిసిందే. అయితే కొన్ని కంపెనీల్లో ఉండే రూల్స్ అండ్ కండీషన్స్ చాలా కఠినంగా ఉంటాయి. వాటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలా కాదని ఎవరైనా గీత దాటితే మాత్రం వేటు తప్పదు. ఇక ఒక యువతికి మాత్రం ఊహించని అనుభవం ఎదురైంది. ఉద్యోగంలో చేరిన కొత్తలోనే ఆ యువతి నిబంధనలు పాటించడం లేదంటూ సదరు కంపెనీ ఆమె ఉద్యోగాన్ని ఊడగొట్టింది. దీంతో షాక్ అయిన ఆ యువతి.. ఉద్యోగ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. ఆమెకు అక్కడ న్యాయం దొరికింది. ఆమెను ఉద్యోగం నుంచి అకారణంగా తీసేశారని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్ ఆ యువతికి పరిహారం అందించాలని కంపెనీని ఆదేశించింది.

లండన్‌లో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆఫీస్‌లో డ్రెస్ కోడ్ పాటించలేదని ఓ మహిళను ఉద్యోగం నుంచి తొలగించిన ఘటనలో ఓ కంపెనీకే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యోగం నుంచి ఆమెను అవసరంగా తొలగించాలని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్.. ఆమెకు పరిహారంగా 30 వేల పౌండ్లు అంటే మన భారత కరెన్సీలో ఏకంగా రూ.32.20 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. ఎలిజబెత్ బెనాస్సీ అనే 18 ఏళ్ల యువతి 2022లో లండన్‌లోని మ్యాక్సిమస్ యూకే సర్వీసెస్‌లో ఒక ఉద్యోగానికి ఎంపికైంది.

అయితే ఆమె ఉద్యోగంలో చేరిన కొన్ని రోజులకే ఆమె డ్రెస్ కోడ్ పాటించకుండా.. ఆఫీస్‌కు స్పోర్ట్స్ షూ వేసుకు వచ్చిందని గుర్తించిన యాజమాన్యం.. ఆమెను ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో ఆమె ఉద్యోగ ట్రిబ్యునల్‌కు వెళ్లి తన గోడును వెళ్లబోసుకుంది. అయితే ఆ కంపెనీకి డ్రెస్ కోడ్ ఉందని తనకు సమాచారం తెలియదని సదరు యువతి పేర్కొంది. అంతేకాకుండా తెలియకుండా తాను స్పోర్ట్స్ షూ వేసుకుని ఆఫీస్‌కు వెళ్లినందుకు అందులోని ఓ మేనేజర్ తనను తీవ్రంగా అవమానించారని తెలిపింది.

అయితే ఎలిజబెత్ బెనాస్సీ చేసిన ఆరోపణలను సదరు కంపెనీ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము నిబంధనలను అతిక్రమించి ఎలాంటి తప్పు చేయలేదని ఆ కంపెనీ పేర్కొంది. ఇరువైపులా వాదనలు విన్న ఉద్యోగ ట్రైబ్యునల్ ఎలిజబెత్ బెనాస్సీకే మద్దతుగా తీర్పును వెలువరించింది.

ఈ క్రమంలోనే అకారణంగా ఉద్యోగం తొలగించినందుకు.. ఆమెకు రూ.32 లక్షలు పరిహారం ఇవ్వాలని తెలిపింది. అయితే ఆ యువతి ఉద్యోగానికి కొత్త అని.. డ్రెస్ కోడ్ గురించి ఆమెకు పూర్తిగా తెలియకపోవచ్చని పేర్కొంది. అది పొరపాటుగా భావించి.. ఆమెకు మరో అవకాశం ఇవ్వకుండా అన్యాయంగా ఉద్యోగం నుంచి తీసేయడం తప్పు అని ఉద్యోగ ట్రైబ్యునల్ వెల్లడించింది.

# 30 సెకన్లలోనే షాపింగ్ మాల్‌ను ఖాళీ చేసిన కస్టమర్లు..



**ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్, బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.**

షాపింగ్ మాల్స్‌లో ఏమైనా ఆఫర్లు ఉన్నాయని తెలిస్తే చాలు అంతా ఎగబడుతుంటారు. ఉదయం నుంచే అక్కడ పడిగాపులు కాస్తూ అందరికంటే ముందు అన్నీ కొనేయాలనుకుంటారు. అలాగే అనుకున్నారు అక్కడి యువత. స్థానికంగా ఉన్న ఓ షాపింగ్ మాల్‌లో భారీ ఆఫర్ ప్రకటించగా.. ఒక్కసారిగా వందలాది మంది షాపులోకి చొరబడ్డారు. కేవలం 30 సెకన్లలోనే షాపు మొత్తాన్ని ఖాళీ చేశారు. అయితే ఆ సమయంలో తొక్కిసలాట కూడా జరిగింది కానీ అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ జరగలేదు.

పండుగలు, పబ్బాలు వస్తున్నాయంటే చాలు అనేక షాపింగ్ మాల్స్ అదిరిపోయే ఆఫర్లు పెడుతూ కస్టమర్లను ఆకర్షిస్తుంటారు. వాటిని అందిపుచ్చుకోవడానికి ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలి వెళ్తూ.. రచ్చ రచ్చ చేస్తుంటారు. ఎంత మంది ఉన్నా సరే తోసుకుంటూ వెళ్లి మరీ నచ్చినవి కొనుక్కుంటారు. అంత మందిలో తమకు ఏమైనా అవుతుందన్న భయం కంటే కూడా.. ఆఫర్ ఎక్కడ మిస్ అయిపోతామేనని ఎక్కువగా జంకుతుంటారు. సేమ్ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది ఆస్ట్రేలియాలో. కాకపోతే గంటల తరబడి వేచి చూడకుండా అర నిమిషంలోనే ఆ షాపును మొత్తం ఖాళీ చేసేశారు.

ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్, బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.

ఆఫర్ అనగానే తక్కువ ధరకే వస్తువులున్నీ ఇస్తున్నారేమో అనుకుంటున్నారమో అంతకు మించిన ఆఫర్ ఇది. ఎవరికి నచ్చిన వస్తువులు వాళ్లు తీసుకుని డబ్బులు కట్టకుండానే ఇంటికి వెళ్లిపోవచ్చు. డేనియల్ బ్రాడ్ షా ప్రకటించిన ఈ ఆఫర్ తెలుసుకున్న ప్రజలు ఉదయమే ఆ షాపింగ్ మాల్ వద్దకు వచ్చారు. వారందరినీ వీధి చివరన నిలబెట్టిన డేనియల్ బ్రాడ్ షా.. షాపింగ్ మాల్ ఓపెన్ చేయగానే వెళ్లమన్నారు. దీంతో వాళ్లంతా ఒక్కసారిగా పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట కూడా జరిగింది. అనేక మంది కింద పడిపోయారు. అయినా అదేం పట్టించుకోకుండా వెంటనే లేచి షాపులోకి పరుగులు పెట్టారు.

కేవలం అర నిమిషంలోనే అక్కడి ప్రజలంతా ఆ బట్టల దుకాణాన్ని ఖాళీ చేశారు. అనేక రకాల బట్టలతో పాటు మరెన్నో వందల వస్తువులను దోచేశారు. కేవలం 30 సెకన్లలోనే షాపు ఖాళీ అవ్వడం చూసి యజమాని డేనియల్ బ్రాడ్ షా కూడా షాక్ అయ్యారు. ఇదిలా ఉండగా.. అంతమంది ప్రజలు షాపు ముందు ఉండడం చూసిన పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఏమైందని ప్రశ్నించగా.. డేనియల్ ప్రకటించిన ఆఫర్ గురించి తెలుసుకున్నారు. తొక్కిసలాట జరిగిందని గుర్తించి.. డేనియల్‌ను విచారించారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పగా పోలీసులు వెనుదిరిగారు.

ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. నెటిజెన్లు షాక్ అవుతున్నారు. రేయ్ ఎవర్రా మీరంతా అని కొందరు, ఆస్ట్రేలియాలో కరువ్ బ్యాచ్ అంటూ మరికొందరు తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. ఓ నెటిజెన్ అయితే.. ఆఫర్ అంటే చాలు ఇండియా అయినా ఇంకేదేశమైనా ఇలాగే మారిపోతుందంటూ రాసుకొచ్చారు.



# 30న జరగబోయే "బసవ జయంతి" ని జయప్రదం చేయండి.!

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 25 శుక్రవారం**

**రాష్ట్ర వీరశైవ లింగాయత్ బి సి సెల్ కన్వీనర్ వై. రుద్ర గౌడ్ వీరశైవ లింగాయత్ కమ్యూనిటీ సమితి వ్యవస్థాపకాధ్యక్షుడు బి సి నాగరాజు**

శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని రాష్ట్ర వీరశైవ లింగాయత్ బి సి సెల్ వైసిపి కన్వీనర్ వై. రుద్ర గౌడ్ గారిని ఆయన నివాసంలో కలిసి ఈ నెల 30వ తేదీ బుధవారం రోజున జరగబోయే విశ్వగురువు, జగజ్యోతి, మహత్మ "శ్రీ బసవ జయంతి" "కరపత్రాలు" లను ఆవిష్కరించారు, తదనంతరం వై. రుద్ర గౌడ్, బి సి నాగరాజు లు పత్రికా ముఖంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పలు గ్రామాల్లోని మన వీరశైవ లింగాయత్ క్యాస్ట్ కమ్యూనిటీ వారందరూ కలిసి ఆ రోజు జరగబోయే రుద్రాభిశేఖం, బసవేశ్వరుడి చిత్ర పటం ఊరేగింపు మొదలైన కార్యక్రమంలో పాల్గొని "శ్రీ బసవ జయంతి" ని జయప్రదం చేయాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నందవరం వీరశైవ సమితి కన్వీనర్ శివప్ప గౌడ్, కార్యకర్తలు బసవరాజు, గురుస్వామి, రామలింగప్పపాల్గొన్నారు.

## జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద ఉగ్ర ముష్కరుల ఆటవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు మస్జీద్ - ఏ -హాఫిజ్ (మార్కజ్)కమిటీ ఆధ్వర్యంలో,మౌనవ్రతం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 25 శుక్రవారం ఉగ్ర ముష్కరణ వెంటనే శిక్షించాలని,ముస్లింలు, హిందువులు బాయ్ బాయ్ అని అన్నారు.లి ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు యూసుఫ్ మౌలానా ఇమ్రాన్ మౌలానా సయ్యద్ చాంద్ ఫారుక్ అల్తాఫ్ మెకానిక్ బాషా అందరూ పాల్గొన్నారు




## మన ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరక



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**

. నందవరం ఏప్రిల్ 25 శుక్రవారం ఎస్సీ కాలనీ 40 బూత్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను నందవరం మండల టీడీపీ నాయకులు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్ గారి ఆధ్వర్యంలో సభ్యత్వ కార్డులను పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 40 బూత్ కన్వీనర్ పి. అనిల్ కుమార్, నందవరం తెలుగు యువత అధ్యక్షుడు జి. అజయ్ పాల్గొనడం జరిగింది.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 25.**

హైదరాబాద్ కు చెందిన అపర్ణ ఎంటర్ ప్రైజస్ లిమిటెడ్ (వెటిరో టైల్స్) సంస్థ శుక్రవారం శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించింది. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడుకు ఆ సంస్థ ప్రతినిధి శ్రీ బి.రమేష్ విరాళం డీడీని అందజేశారు.



## పత్తి విత్తన దుకాణాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి.

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ఏప్రిల్ 25**

సి.బెళగల్ మండలంలో ని పత్తి విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి .మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వ్యవసాయ అధికారి మండలంలోని ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీ, కిసాన్ మాల్ మరియు మన గ్రోమోర్ సెంటర్ల నందు పత్తి విత్తనాలను పరిశీలించారు. ఈ దుకాణాల యందు పరీక్షా నిమిత్తం పత్తి నమూనాలను శాంపుల్స్ తీసి విశాఖపట్నం మరియు తిరుపతి ల్యాబ్ నకు పంపు నట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మినట్లయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడును అని వ్యవసాయ అధికారి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఒక పత్తి విత్తనం ప్యాకెట్ 475 గ్రాములు మరియు ఒక పత్తి విత్తన ప్యాకెట్ ధర 901/- రూపాయలు అదేవిధంగా రైతులకు తప్పనిసరిగా రైతులకు రసీదు ఇవ్వాలని తెలిపారు. రైతులు కూడా పంట పూర్తి అయేంతవరకు ఆ పత్తి విత్తన ప్యాకెట్లను మరియు రసీదును భద్రపరుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైనా గాని లూజు పత్తి విత్తనాలు అమ్మిన వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత-ప్రజారోగ్యానికి తొలిమెట్టు




**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 25.**



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ V. బాలకృష్ణ నాయక్ గారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుంది. మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఈ దోమల లార్వా వృద్ధి చెందుతుంది. మలేరియా జ్వరానికి మూలం 'ప్లాస్మోడియం' అనే పరాన్నజీవి. ఇది దోమలతో ముఖ్యంగా ఆడ అనాఫిలస్ దోమల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తిస్తుంది. దోమలు తమ గుడ్లను రక్తంలో వృద్ధి చేసుకోవటానికి మనుషులను కుడుతుంటాయి. అప్పటికే మలేరియాతో బాధపడుతున్న వ్యక్తిని దోమ కుడితే దానికీ పరాన్న జీవి సోకుతుంది. ఆ దోమ మరొకరిని కుట్టినప్పుడు లాలాజలం ద్వారా వ్యక్తి రక్తంలోకి పరాన్నజీవి ప్రవేశిస్తుంది. ఇది కాలేయంలోకి చేరుకొని పరిపక్వమై, వృద్ధిచెందుతుంది. కాలేయ కణాలను ఇన్‌ఫెక్షన్‌కు గురిచేస్తుంది. ఆ కణాలు విచ్ఛిన్నం కావటం వల్ల పరాన్న జీవులు రక్తంలోకి, తర్వాత ఎర్ర కణాలకు చేరుకుని ఇన్ఫెక్షన్‌ను కలుగ చేస్తాయి. మలేరియా కారక పరాన్న జీవిలో ఫాల్సిఫారమ్, వైవాక్స్, ఒవేల్, మలేరియా అనే ముఖ్య రకాలున్నాయి. రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు ఏడాది పొడవునా దోమల నియంత్రణ చర్యలు తీసుకుంటున్నాం. గతంతో పోలిస్తే మలేరియా కేసులు ఏటేటా తగ్గుముఖం పడుతుండటం ఎంతో స్వాగతించాల్సిన విషయం. దోమలు కుట్టకుండా చూసుకోవటం-దోమ తెరలు వాడటం, ఇంటి పరిసరాల్లో దోమల నియంత్రణ మందులు వాడటం - కొబ్బరి చిప్పలు, పాతటైర్లు వంటివి లేకుండా చూసుకోవాలి. -కూలర్లలో నీరు లేకుండా చూసుకోవాలి.మలేరియా లక్షణాలైన చలి, వణుకుతో కూడిన జ్వరం-తలనొప్పి, ఒంటినొప్పులుపరీక్షలు ర్యాపిడ్ డయాగ్నొస్టిక్ టెస్ట్ (ఆర్‌డిటి) ప్యారాసైట్ ఎఫ్, వి ద్వారా ఫాల్సిఫారమ్, వైవాక్స్ రకం మలేరియాను నిర్ధారించొచ్చు.

రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో...జాతీయ కీటక జనిత వ్యాధి నిరోధక కార్యక్రమం (ఎన్‌విబిడిసిపి)లో భాగంగా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, జపనీస్ ఎన్సెఫలైటిస్, ఫైలేరియాకు సంబంధించిన కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం, ఎన్‌హెచ్‌ఎం సహకారంతో నిర్వహిస్తోంది. మలేరియా, ఇతర వ్యాధికారక దోమలతో కలిగే వ్యాధులకు ప్రాథమిక నిర్ధారణ, పూర్తి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. సమగ్ర దోమ నియంత్రణ చర్యలు (ఎల్‌ఎల్‌ఐఎన్‌ఎస్)లో భాగంగా పురుగుమందుల స్ప్రే (ఐఆర్‌ఎస్)లను ప్రతిరోజూ విద్యా శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్, మున్సిపల్‌శాఖల సమన్వయంతో సంయుక్తంగా నిర్వహిస్తున్నాం. 2025 లో జనవరి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదు.ప్రత్యేక కార్యక్రమాలు వెక్టర్ కంట్రోల్ అండ్ హైజీన్ యాప్ ప్రవేశపెట్టి వ్యాధి కారక, దోమల నియంత్రణ చర్యలపై డిజిటల్ ప్లాట్‌ఫాంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అమలు చేస్తున్నాం. జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఒలు సమీక్షా సమావేశాలు నిర్వహించి వ్యాధుల నియంత్రణపై చర్యలు తీసుకుంటున్నారు .గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు స్వచ్ఛత, వ్యక్తిగత రక్షణ చర్యలుపై అవగాహన కల్పిస్తున్నాం. 2027 నాటికి జిల్లాల్లో మలేరియాను పూర్తిగా నిర్మూలించటమే లక్ష్యంగా కృషి జరుగుతోంది. 1000జనాభాకు ఒక కేసు కన్నా తక్కువగా ఉండడం. ఎబిఇఆర్ వార్షిక రక్త పరీక్షా నిష్పత్తి 10 శాతానికిపైగా ఉండచం, ఎంబిఇఆర్ నెలవారీ రక్త స్మియర్ పరీక్షా నిష్పత్తి 1 శాతానికిపైగా ఉండేలా చూడటం.ఎపిఐ (వార్షిక పరాన్న జీవి ప్రబలత్వం 0.50 కన్నా తక్కువగా తగ్గించడం. స్థానికంగా జన్మించిన మలేరియా కేసులను పూర్తిగా నిరోధించటం. అధిక మలేరియా ప్రబలమైన ప్రాంతాల్లో ఎల్‌ఎల్‌ఐఎన్‌ఎస్ దీర్ఘకాలం ప్రభావం చూపించే పురుగుమందు గల దోమతెర ద్వారా ప్రమాదంలో ఉన్న జనాభాకు పూర్తి రక్షణ కల్పించడం. మలేరియాకు తక్షణ నిర్ధారణ పూర్తి చికిత్స అందించటం. మలేరియా నియంత్రణఇండోర్ రెసిడ్యూయల్ స్ప్రే పరిధి జనాభాలో

గృహాల్లో 85 శాతం లేదా అంతకంటే ఎక్కువస్థాయికి చేరుకోవడం, నిఘా నివేదికల పర్యవేక్షణ వారానికి నెలకు ఒకసారి సమీక్షలు నిర్వహించటం, సమాజ భాగస్వామ్యంతో ఐఇసి బిసిసి కార్యకలాపాలను బలోపేతం చేయడం ద్వారా కీటకజనిత వ్యాధులను నివారించడం జరుగుతుందని జిల్లా మలేరియా అధికారి శ్రీ %+.ఖ%. రూప్ కుమార్ తెలిపినారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి మెడికల్ కాలేజీ సర్కిల్ వరకు స్లోగన్స్ మరియు బ్యానర్స్ తో వెళ్లి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిపిఎమ్ఓ డాక్టర్ శ్రీనివాసరావ్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, కిరణ్ కుమార్ డిప్యూటి డెమో, బాబు నెహ్రూ రెడ్డి హెచ్ ఇఓ,పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు,సబ్ యూనిట్ అధికారులు,పట్టణ ఆరోగ్య కేంద్రాల %ూచీవీ% లు ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మే 11 నుండి 19వ తేదీ వరకు నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 25**

నారాయణవనం శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు మే 11 నుండి 19వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. మే 10న అంకురార్పణం నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

తేదీ 11-05-2025
ఉదయం – ధ్వజారోహణం
రాత్రి – పెద్దశేష వాహనం
12-05-2025
ఉదయం – చిన్నశేష వాహనం
రాత్రి – హంస వాహనం
13-05-2025
ఉదయం – సింహ వాహనం
రాత్రి – ముత్యపుపందిరి వాహనం
14-05-2025
ఉదయం – కల్పవృక్ష వాహనం
రాత్రి – సర్వభూపాల వాహనం




15-05-2025
ఉదయం – మోహినీ అవతారం
రాత్రి – గరుడ వాహనం
16-05-2025
ఉదయం – హనుమంత వాహనం
రాత్రి – గజ వాహనం
17-05-2025
ఉదయం – సూర్యప్రభ వాహనం
రాత్రి – చంద్రప్రభ వాహనం
18-05-2025
ఉదయం – రథోత్సవం
రాత్రి – అశ్వవాహనం, కల్యాణోత్సవం
19-05-2025
ఉదయం – చక్రస్నానం
రాత్రి – ధ్వజావరోహణం

బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజూ ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. మే 18వ తేదీ రాత్రి 8.30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. రూ.1000/- చెల్లించి గృహస్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక వడ, కుంకుమ బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



## భారతదేశ దశా దిశ నిర్దేశకుడు అంబేద్కర్

**- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శనకు హాజరైన వేలాదిమంది**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 25 శుక్రవారం టౌన్ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS) ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరానికి చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీకి చెందిన రంగస్థల నటులచే.. గురువారం రాత్రి ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపల్ ఓపెన్ థియేటర్ నందు నాటిక ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వేలాది మంది దళిత,బహుజనులు, ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలు వేలాదిగా తరలివచ్చారు. కె.వి.పి.ఎస్. జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (AICC) రాష్ట్ర కార్యదర్శి, టిడిపి నాయకులు డా. మల్లెల ఆల్ ఫ్రేడ్ రాజు, సిపిఎం నాయకులు రామాంజనేయులు, గోవిందు, టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్ చైతన్య మాదిగ, బీసీ సంఘం నాయకులు డాక్టర్ గణేష్ తదితరులు హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడారు. రంగస్థలం నటులచే అంబేద్కర్ జీవిత చరిత్రను నాటక కళా రూపంలో ప్రదర్శించడం కృషికి అభినందనీయమని ప్రశంసలు కురిపించారు. ఈనాటిక దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగింది

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు..,. డాక్టర్ మల్లు వెంకట్ రెడ్డి.



**నందికొట్కూర్,( ఉత్తేజిత ప్రతినిధి ):ఏప్రిల్ :25:**

భగవత్కథా శ్రవణమునందు ఎవరి నేత్రాలు చెమ్మగిల్లుతాయో వారే ఉత్తమ భక్తులని, నిర్మలమైన భక్తి మనసును శుద్ధిపరచి, పవిత్రంగా మార్చుతుందని, అటువంటి నిర్మలమైన భక్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి అని, అప్పుడే దేశంతో పాటు ప్రపంచం స్వర్గధామం అవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత మూడు రోజులు వీరం నాగేశ్వరరెడ్డి, తరిగొండ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షులు పసుపులేటి నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ యం.పార్వతి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, స్కాలర్స్ పాఠశాల అధ్యక్షులు కాళ్ళూరి శివప్రసాద్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఏడో రోజూ లాభాల్లో.. 80 వేల మార్క్ దాటిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఏడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. మన మార్కెట్లు మాత్రం రాణించాయి. భవిష్యత్‌లో జరిగే వాణిజ్య చర్చల్లో చైనా దిగుమతులపై సుంకాలు తగ్గిస్తామని ట్రంప్ పేర్కొనడం, వడ్డీ రేట్ల విషయంలో విభేదిస్తున్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పోవెల్‌ను తొలగించే ఉద్దేశమేదీ తనకు లేదంటూ ఆయన ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. దేశీయంగా ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బ్యాంకింగ్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్క్ ఎగువన ముగిసింది.

సెన్సెక్స్ ఆరంభంలోనే 80 వేల మార్కును అందుకుంది. 80,142.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,595.59) లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కాస్త ఒడుదొడుకులకు లోనైనా.. మళ్లీ పుంజుకొంది. ఇంట్రాడేలో 80,2454 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 520.90 పాయింట్ల లాభంతో 80,116.49 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 161.70 పాయింట్ల లాభంతో 24,328.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 24 పైసలు బలహీన పడి 85.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.25 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు కాస్త తగ్గుముఖం పట్టి 3239 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## ప్రైవేటు వినియోగం, పెట్టుబడులు పెరుగుతాయ్

**రేట్ల కోతపై ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**

ముంబయి: ప్రామాణిక వడ్డీ రేట్లలో కోత వల్ల, ప్రైవేటు వినియోగం పెరుగుతుందని.. ఫలితంగా ప్రైవేటు పెట్టుబడుల పునరుద్ధరణకు ప్రోత్సాహం అందిస్తుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ), స్వల్పకాలిక రుణ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి, 6 శాతానికి పరిమితం చేస్తూ, ఈ నెల 9న ప్రకటించిన సంగతి విదితమే. ఫిబ్రవరి సమీక్షలోనూ రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి విదితమే. 'రిటెయిల్ ద్రవ్యోల్బణం లక్షిత 4 శాతం వద్ద ఉన్నప్పుడు, ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగాన్ని పెంచడానికి అనువుగా ద్రవ్య విధానం ఉండాలి. అంతర్జాతీయంగా అనిశ్చితి పరిస్థితులు ఉన్నందున, దేశీయ గిరాకీని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంద'ని ఎంపీసీ సమావేశంలో మల్హోత్రా అభిప్రాయ పడ్డారు. పరపతి విధాన సమీక్ష ముఖ్యాంశాలను ఆర్‌బీఐ బుధవారం వెల్లడించింది. ఎంపీసీ తదుపరి సమావేశం జూన్ 4-6 తేదీల్లో జరగనుంది.

## రూ.12,800 కోట్లతో 2 అణు రియాక్టర్లు నిర్మించనున్న ఎంఈఐఎల్



### ఎన్‌పీసీఐఎల్ నుంచి ఆర్డర్

హైదరాబాద్: 2 అణు రియాక్టర్ యూనిట్ల నిర్మాణానికి న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐఎల్) నుంచి ఆర్డర్ లభించిందని హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) వెల్లడించింది. ఇప్పటివరకు ఎన్‌పీసీఐఎల్ ఒకేసారి జారీ చేసిన అతిపెద్ద ఆర్డర్ ఇదే. దీని ప్రకారం కర్ణాటకలోని కైగా అణువిద్యుత్తు కేంద్రంలో 700 మెగావాట్ల సామర్థ్యం గల 2 అణు రియాక్టర్లను ఎంఈఐఎల్ నిర్మించాల్సి ఉంటుంది. వీటిని కైగా యూనిట్ 5, యూనిట్ 6 అని పిలుస్తారు. దీంతో అణు విద్యుత్తు ప్రాజెక్టుల నిర్మాణంలోకి ఎంఈఐఎల్ గ్రూప్ అడుగుపెట్టినట్లు అవుతోంది. ఈ పర్చేజ్ ఆర్డర్‌కు సంబంధించిన పత్రాలను ముంబయిలోని ఎన్‌పీఐసీఎల్ కేంద్ర కార్యాలయంలో తన బృందంతో కలిసి ఎంఈఐఎల్ డైరెక్టర్ సుబ్బయ్య అందుకున్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహణకు తగిన సంస్థను ఎంపిక చేయడానికి ఎన్‌పీసీఐఎల్ తొలిసారిగా క్వాలిటీ-కమ్-కాస్ట్-బేస్డ్ సెలక్షన్ విధానాన్ని అనుసరించింది. బీహెచ్‌ఈఎల్, ఎల్‌అండ్‌టీ తదితర అగ్రశ్రేణి సంస్థలతో పోటీపడి ఈ కాంట్రాక్టును సొంతం చేసుకున్నట్లు ఎంఈఐఎల్ పేర్కొంది. పోటీ ధర కోట్ చేయడం, సాంకేతిక నైపుణ్యం వల్లే తమకు ఈ అవకాశం లభించిందని వివరించింది. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణ (ఈపీసీ) పద్ధతిలో ఈ ఆర్డరును సకాలంలో పూర్తి చేస్తామనే విశ్వాసాన్ని సంస్థ వ్యక్తం చేసింది. ఎంఈఐఎల్ గ్రూపు విద్యుత్తు, హైడ్రోకార్బన్స్, నీటిపారుదల, చమురు- సహజవాయువు, రక్షణ, రవాణా రంగాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిర్వహిస్తోంది.



## ప్యూర్ ఈవీ నుంచి గ్రిడ్ స్టోరేజ్ ఉత్పత్తి

హైదరాబాద్: విద్యుత్తు ద్విచక్ర వాహనాల సంస్థ అయిన ప్యూర్ ఈవీ, కొత్తగా బ్యాటరీ ఆధారిత 5 మెగావాట్ల ప్యూర్‌పవర్ గ్రిడ్ స్టోరేజ్ ఉత్పత్తిని ఆవిష్కరించింది. సౌర, పవన విద్యుత్తు ప్రాజెక్టుల్లో దీన్ని ఉపయోగిస్తారు. దీంతో పాటు భారీ వాణిజ్య, పారిశ్రామిక ప్రాంగణాల్లో, జాతీయ రహదార్లపై ఈవీ ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లలో ఇది ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని ప్యూర్ ఈవీ ఎండీ నిషాంత్ వివరించారు. విద్యుత్తు నిల్వ ఉత్పత్తులను ఆవిష్కరించడానికి వచ్చే 18- 36 నెలల వ్యవధిలో రూ.400 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు ఆయన వివరించారు. దీనివల్ల ప్రస్తుతం ఉన్న 250 మెగావాట్ల సామర్థ్యం, 2.5 గిగావాట్లకు పెరుగుతుందని పేర్కొన్నారు. బ్యాటరీ టెక్నాలజీ, పవర్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఎంతో నైపుణ్యాన్ని సాధించడం ద్వారా గ్రిడ్ స్థాయి ఉత్పత్తిని తీసుకురాగలిగినట్లు తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బిఈఎస్ఎస్) ఉత్పత్తులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని వివరించారు.

## ఏథర్ ఎనర్జీ రూ.2,981 కోట్ల ఐపీఓ..

### ధరల శ్రేణి వివరాలు ఇవే

ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపీఓ ధరల శ్రేణిని ప్రకటించింది. రూ.2,981 కోట్ల ఐపీఓకు సంబంధించి ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.304-321గా పేర్కొంది. ఏప్రిల్ 28 నుంచి 30 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 25న విండో తెరుచుకోనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెయిన్ బోర్డు నుంచి పబ్లిక్ ఆఫర్‌కు వస్తున్న తొలి ఐపీఓ ఇదే కావడం గమనార్హం.


ఏథర్ ఎనర్జీ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూలో తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,626 కోట్లు సమీకరించనుంది. దీంతోపాటు 1.1 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ప్రమోటర్లు, వాటాదారులు తమ వాటాలను ఆ మేర తగ్గించుకోనున్నారు. రూ.11,956 కోట్ల విలువ వద్ద మొత్తం రూ.2,981 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించేందుకు కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను మహారాష్ట్రలోని ద్విచక్ర వాహన ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రుణాన్ని తగ్గించుకునేందుకు కంపెనీ వినియోగించుకోనుంది. కొంత మొత్తాన్ని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సామర్థ్యాలు పెంచుకోవడానికి వినియోగించబోతోంది.

ఐపీలో భాగంగా 75 శాతం షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కంపెనీ కేటాయించింది. 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 10 శాతం షేర్లను రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేసింది. యాక్సిస్ క్యాపిటల్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్, జేఎం ఫైనాన్షియల్, నొమురా బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మరో విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. గతేడాది రూ.రూ.6,415 కోట్లను ఐపీఓ ద్వారా సమీకరించింది. విద్యుత్ వాహన విభాగంలో ఐపీఓకు వస్తున్న రెండో సంస్థగా ఏథర్ ఎనర్జీ నిలవనుంది.

## ఇన్‌స్టా వీడియో ఎడిటింగ్ కోసం ప్రత్యేక యాప్

ప్రముఖ సామాజిక మాధ్యమం ఇన్‌స్టాగ్రామ్ క్రియేటర్లకు గుడ్‌న్యూస్. ఆ సంస్థ నుంచి వీడియో ఎడిటింగ్ కోసం ప్రత్యేక యాప్ ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. 'ఎడిట్స్' పేరుతో దీన్ని విడుదల చేసింది. మూడు నెలల క్రితమే దీన్ని ప్రకటించిన ఆ సంస్థ.. మంగళవారం నుంచి యూజర్లకు అందుబాటులోకి తెచ్చింది. మొబైల్‌లోనే సులువుగా వీడియో ఎడిటింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ యాప్‌ను తెచ్చారు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు వినియోగించుకోవచ్చు.

ఈ యాప్ ద్వారా హై క్వాలిటీ ఫుటేజీని రికార్డు చేయడంతోపాటు ఎడిటింగ్ టూల్స్ ద్వారా సులువుగా వీడియోలను ఎడిట్ చేసుకోవచ్చు. సింగిల్ క్లిక్‌తో టచ్ అప్, గ్రీన్ స్క్రీన్, మ్యూజిక్ క్యాటలాగ్, టైమర్, కౌంట్‌డౌన్ వంటి టూల్స్‌ను వినియోగించుకోవచ్చు. ఎడిట్స్ సాయంతో స్టిల్ ఇమేజులను సైతం ఏఐ యానిమేషన్ సాయంతో వీడియోగా మార్చుకోవచ్చు. గ్రీన్ స్క్రీన్, వీడియో ఓవర్‌లే ఆప్షన్ ద్వారా బ్యాగ్రౌండ్‌ను మార్చుకోవచ్చు. యాప్‌లో బ్యాగ్రౌండ్ నాయిస్‌ను క్లియర్‌చేసి మెరుగైన ఆడియోను అందిస్తుంది. ఎడిట్స్‌లో ఎడిట్ చేసిన వీడియోలను మెటా యాప్స్ అయిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో వెంటనే షేర్ చేసుకోవచ్చు. ఈ వీడియోను వాటర్‌మార్క్ లేకుండా ఇతర ప్లాట్‌ఫామ్స్‌లోనూ వినియోగించుకోవచ్చు.




## భారీగా దిగొచ్చిన బంగారం ధరలు..

### దాదాపు రూ.3వేలు తగ్గిన పసిడి



దిల్లీ: అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,700గా ఉంది. అటు వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది.

మంగళవారం నాటి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది.

చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. "వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చు" అని కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ కేడియా అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## లగ్జరీ బ్యాగులు, వాచీలపై.. 1శాతం టీసీఎస్

దిల్లీ: లగ్జరీ వస్తువుల విక్రయాలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.10 లక్షలు అంతకంటే ఎక్కువ విలువ చేసే బ్యాగులు, చేతి గడియారాల వంటి వాటిపై 1 శాతం టీసీఎస్ (మూలం వద్ద వసూలుచేసే పన్ను) ప్రకటించింది. ఏప్రిల్ 22 నుంచే ఈ టీసీఎస్ అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. ఈమేరకు ఆదాయపు పన్ను విభాగం బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

పెయింటింగ్స్, శిల్పాలు, సన్‌గ్లాసెస్, హ్యాండ్‌బ్యాగ్‌లు, పాదరక్షలు, హోం థియేటర్ సిస్టమ్స్, రేసింగ్ గుర్రాలు, చేతి గడియారాలు, హై ఎండ్ స్పోర్ట్స్ వేర్, క్రీడా పరికరాలు వంటివాటిపై ఈ టీసీఎస్ వర్తిస్తుందని ఐటీ శాఖ తమ నోటిఫికేషన్‌లో పేర్కొంది. అధిక విలువ కలిగిన వస్తువుల విక్రయాల్లో పారదర్శకతను పెంచేందుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజా నిర్ణయంతో విక్రయదారులు టీసీఎస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలాగే లగ్జరీ వస్తువులను కొనుగోలు చేసే సమయంలో కస్టమర్లు కేవీసీ, ఇతర డాక్యుమెంట్లను పూర్తిచేయాలి. ఈ నిర్ణయంతో లగ్జరీ వస్తువుల అమ్మకాలపై నియంత్రణ ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సరికొత్త లాకర్ సిస్టమ్స్‌ని ఆవిష్కరించిన గోద్రెజ్




హైదరాబాద్, ఏప్రిల్ 23: సెక్యూరిటీ సొల్యూషన్స్ మార్కెట్‌లో అగ్రస్థానంలో ఉన్న గోద్రెజ్ సెక్యూరిటీ సొల్యూషన్స్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకునేలా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణ మార్కెట్‌లోకి సరికొత్త ప్రీమియం, టెక్ ఆధారిత హోమ్ లాకర్లను ప్రవేశపెట్టింది. ఇటు కన్స్యూమర్ అటు ఇనిస్టిట్యూషనల్ సెగ్మెంట్లలో అగ్రగామిగా కొనసాగుతున్న కంపెనీ.. హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా తన కార్యకలాపాలను మరింతగా విస్తరించే లక్ష్యంతో సరికొత్త లాక్లను ఆవిష్కరించింది.

## వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వ వాటా 49 శాతానికి మించదు

### కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



దిల్లీ: వొడాఫోన్ ఐడియా (వీఐఎల్)లో వాటాను 49 శాతానికి మించి పెంచుకునే యోచన ప్రభుత్వానికి లేదని కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. ఆ కంపెనీని ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)గా మార్చాలని భావించడం లేదని స్పష్టం చేశారు. వొడాఫోన్ ఐడియా మెరుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల రూ.36,950 కోట్ల స్పెక్ట్రమ్ బకాయిలను, ఈక్విటీగా మార్చుకోవడంతో వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వం వాటా 48.99 శాతానికి చేరింది. అంతకు ముందు కంపెనీలో ప్రభుత్వానికి 22.6% వాటా ఉండేది. ప్రభుత్వం బకాయిలను ఈక్విటీగా మార్చుకున్నప్పటికీ.. భవిష్యత్తు చెల్లింపుల కోసం వొడాఫోన్ ఐడియా ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఎంటీఎన్‌ఎల్ రుణాలపై మాట్లాడుతూ.. కంపెనీ రుణాలు తీర్చేందుకు భూములు విక్రయిస్తామని సింధియా స్పష్టం చేశారు.



## బైక్‌ను మినీ ట్రాక్టర్‌గా మార్చేశాడు..

ప్రకాశం: నేటి కాలంలో వ్యవసాయ పనులు చేయాలంటే.. ట్రాక్టర్ తప్పనిసరి అయ్యింది. భూమి దున్నడం దగ్గర నుంచి పంట కోసి ఇంటికి చేర్చే వరకు.. అనేక సందర్భాల్లో ట్రాక్టర్ అవసరం ఉంటుంది. మరి చిన్న, సన్నకారు రైతులు ట్రాక్టర్ కొనాలంటే అసలు సాధ్యం కాదు. బాడుగకు తెచ్చుకుంటే ఖర్చులు పెరుగుతాయి. ఇదుగో ఈ సమస్యల పరిష్కరించాడు ఓ వ్యక్తి. బైక్‌నే ట్రాక్టర్‌లా పని చేసేలా మార్చాడు. మరి అతడు ఏమైనా గొప్ప గొప్ప యూనివర్శిటీల్లో పెద్ద పెద్ద చదువులు చదివిడా అంటే కాదు.. అతడో సామాన్య బైక్ మెకానిక్. ఆ వివరాలు మీ కోసం

మనిషి తలుచుకుంటే సాధ్యం కానిది ఏది లేదంటారు. మానవ మెదడే అతి పెద్ద అద్భుతం.. మరి దానికి కాస్త పదును పెడితే.. అది సృష్టించే విజయాలు ఎన్నో. చరిత్ర సృష్టించాలంటే.. పెద్ద పెద్ద కాలేజీల్లో.. గొప్ప గొప్ప చదువులు చదవాల్సిన అవసరం లేదు. కాస్త బుర్రకు పదును పెడితే.. ఎన్నో అద్భుతాలు చేయవచ్చు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే బైక్ మెకానిక్ కూడా ఇలానే ఆలోచించి.. అద్భుతం చేశాడు. చిన్న ఆలోచనతో లక్షల రూపాయల ఖర్చు చేయాల్సిన అవసరాన్ని అధిగమించాడు. ఒకప్పుడు వ్యవసాయం చేయాలంటే ఎడ్లు కచ్చితంగా ఉండాల్సిందే. ఇప్పుడైతే ట్రాక్టర్ తప్పనిసరి అయ్యింది. మరి చిన్న, సన్నకారు రైతులు లక్షల రూపాయలు ఖర్చు చేసి ట్రాక్టర్ కొనాలంటే కష్టం. ఆ సమస్యను సదరు రైతు మెకానిక్ పరిష్కరించాడు.

ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, ఎడ్లూరిపాడుకు చెందిన హజ్రత్ వలి అనే బైక్ మెకానిక్ కాస్త వినూత్నంగా ఆలోచించి.. ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్‌గా పనిచేసేలా మార్చి.. రైతులకు మేలు చేశాడు. వలి కనిపెట్టిన ఈ పరికరం ద్వారా.. రైతులు వ్యవసాయ పనులు చక్కబెట్టుకోవచ్చు. దీని తయారికి గాను వలికి అవసరమైన మొత్తం కేవలం 20 వేల రూపాయలు మాత్రమే.

**ఒంగోలులో టీడీపీ నేత హత్య..**

బైక్‌ను ట్రాక్టర్‌గా మార్చాలని భావించిన వలి.. ముందుగా తన ద్విచక్ర వాహనం టైర్లను తొలగించి.. వాటి స్థానంలో బురదలో దిగబడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా తయారుచేసిన బలమైన ఐటన్ చక్రాలను అమర్చాడు. దాని సామర్థ్యానికి అనుగుణంగా నాగలి, స్ప్రేయర్, విత్తనాలు వేసే పరికరంతో పాటుగా ట్రాలీని కూడా ఏర్పాటు చేశాడు. తమ అవసరానికి తగ్గట్టు రైతులు ఈ పరికరాలను సులభంగా అమర్చుకునేలా లాకింగ్ సిస్టమ్‌ని కూడా అభివృద్ధి చేశాడు.. దీని కోసం రూ. 20,000 ఖర్చు చేశానని వలి చెప్పుకొచ్చాడు. ఎవరైనా పాత బైక్ తీసుకువస్తే, వారి అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తానని చెబుతున్నాడు వలి. సాధారణ బైక్ మెకానిక్ సాధించిన ఈ విజయం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తుంది. రైతులకు ఎంతో మేలు చేశావని ప్రతి ఒక్కరు అతడిని ప్రశంసిస్తున్నారు.

# మండిపోతున్న సూర్యుడు... ఈ సీజన్‌లోనే రికార్డు ఉష్ణోగ్రత

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి. నంద్యాలలో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాల జిల్లాలో ఈ సీజన్‌లోనే గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఎండలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వడదెబ్బ తగలకుండా నిమ్మరసం, పండ్ల రసాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండ వేడిమిని తట్టుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోండి. ఈ వేసవిలో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి!

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణం నిప్పుల కుంపటిని తలపిస్తోంది. ఈ సీజన్‌లో ఎన్నడూ లేని స్థాయిలో నంద్యాల జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదైంది. బుధవారం నంద్యాల జిల్లా గోనవరంలో 44 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధికమని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. వైఎస్సార్ జిల్లాలో 28, నంద్యాల 22, ప్రకాశం జిల్లాలో 17, పల్నాడు 14, కర్నూలు జిల్లాలోని పదిచోట్ల 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 135 ప్రాంతాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్‌లోని 30 మండలాల్లో తీవ్రవడగాలులు, 29 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉండటం, ఎండవేడిమి నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు.

ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు పైగా నమోదవుతున్న నేపథ్యంలో వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ పనుల కోసం బయట తిరిగే వారు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర వడగాలుల నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. నిమ్మరసం, పండ్లరసాలు, మజ్జిగ, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ వంటివి తీసుకోవాలని చెప్తున్నారు. వేసవి సీజన్‌లో దొరికే పుచ్చకాయ, కర్బూజా వంటి పండ్లతో పాటుగా కీరదోస, బత్తాయి, ద్రాక్ష, పైనాపిల్ ఎక్కువగా తీసుకోవాలని చెప్తున్నారు. వీటిలో నీటిశాతం అధికంగా ఉంటుందని.. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా కాపాడతాయని



వివరిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లడం మంచిది కాదని.. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు.

**వడదెబ్బ ఎవరికి తగులుతుందంటే..**

ఎండాకాలంలో వడదెబ్బ ఫలానా వయసు వారికే తగులుతుందని చెప్పడానికి వీలులేదు. ఎవరికైనా తగలవచ్చు. అయితే శిశువులు, చిన్నపిల్లలు, గర్భిణులతో పాటుగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. సెలవుల సీజన్ కావటంతో శుభకార్యాలు, విహార యాత్రలకు ఎక్కువగా వెళ్తుంటారని, ఈ సమయాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని.. వేపుళ్లు, జంక్‌ఫుడ్, మద్యం, మాంసాహారం తక్కువగా తీసుకుంటే మంచిదంటున్నారు. తీవ్రమైన తలనొప్పి, వికారం, వాంతులు, రక్తపోటులో తగ్గుదల వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# 10 రోజులుగా రైల్వేస్టేషన్‌లోనే బ్యాగ్..

విజయవాడ: విజయవాడ రైల్వేస్టేషన్‌లో మంగళవారం జరిగిన ఓ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనలో పోలీస్ జాగిలం లియోను అందరూ అభినందిస్తున్నారు. రైల్వే డీఐజీ ఆదేశాలతో రైల్వే పోలీసులు విజయవాడ రైల్వేస్టేషన్‌లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లియో డాగ్ ఓ బ్యాగ్ వద్ద ఆగిపోయింది. క్లోక్ రూమ్‌లోని బ్యాగ్ వద్ద లియో డాగ్ ఆగిపోవటంతో రైల్వే పోలీసులు ఏముందా అని చెక్ చేశారు. అందులో ఉన్నది చూసి షాక్ తిన్నారు. దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.



తేదీ ఏప్రిల్ 22, 2025 మంగళవారం.. ప్రదేశం విజయవాడ రైల్వేస్టేషన్.. వచ్చీ పోయే ప్రయాణికులతో రైల్వేస్టేషన్ కిటకిటలాడుతోంది. ఈ ఉరుకుల పరుగుల గజిబిజి జీవితంలో ఎవరి దారి వారిదే, ఎవరి పయనం వారిదే. రైళ్లు వస్తున్నాయి, పోతున్నాయి.. ప్రయాణికులు రైళ్లు దిగుతున్నారు, ఎక్కుతున్నారు. అంతలో హఠాత్తుగా కలకలం.. పోలీస్ జాగిలం లియోతో రైల్వేస్టేషన్‌లోకి ఎంట్రీ ఇచ్చారు పోలీసులు. లియో డాగ్ సాయంతో ప్రయాణికుల లగేజీని తనిఖీ చేస్తూ వస్తున్నారు. ఇంతలో ఒకటో నంబర్ ప్లాట్ ఫామ్ మీద ప్రయాణికులు సామాన్లు భద్రపరచుకునే క్లోక్ రూమ్ వచ్చింది. అప్పటి వరకూ గబ గబా పరుగులు తీసిన లియో, అక్కడకు రాగానే ఎర్ర జెండా చూసిన రైలులా ఠపీమని ఆగిపోయింది. లియో వెంట వచ్చిన రైల్వే పోలీసులతో పాటుగా.. ప్లాట్ ఫామ్ మీద ఉన్న రైలు ప్రయాణికుల్లోనూ ఒకటే ఉత్కంఠ.. లియో ఎందుకాగింది?

క్లోక్ రూమ్ ముందు ఆగిన లియో.. నెమ్మదిగా ఆ రూమ్‌లోకి ప్రవేశించింది. ఒక్కొక్క బ్యాగును వాసన చూస్తూ పసిగడుతూ వచ్చిన లియో.. ఒక్క బ్యాగ్ వద్ద ఆగిపోయింది. ఆ అనుమానిత బ్యాగ్ వద్ద నుంచి లియో పక్కకు జరగలేదు. దీంతో రైల్వే పోలీసుల అనుమానం బలపడింది. ఆ అనుమానిత బ్యాగులో ఏముందనే ఉత్కంఠ పెరిగింది. అలాగే ఆ బ్యాగ్ ఎవరిదనే దానిపైనా పోలీసులు దృష్టిపెట్టారు. గుమాస్తాను పిలిపించి.. క్లోక్ రూమ్‌లో కనిపించిన అనుమానిత బ్యాగ్ గురించి వివరాలు అడిగారు. అయితే ఆ బ్యాగ్ ఎవరిదో తమకు తెలియదని.. ఏప్రిల్ పదో తేదీ నుంచి ఆ బ్యాగ్ క్లోక్ రూమ్‌లో ఉన్నట్లు రైల్వే సిబ్బంది సమాధానం ఇచ్చారు. దీంతో ఉత్కంఠ మరింత పెరిగింది.

అనుమానిత బ్యాగ్‌ను ఓపెన్ చేస్తే..

లియో డాగ్ పసిగట్టిన బ్యాగ్‌ను రైల్వే పోలీసులు తెరిచి చూసి షాక్ తిన్నారు. అందులో భారీగా నోట్ల కట్టలు కనిపించాయి. అలాగే బంగారం, వెండి నగలు దర్శనమివ్వటంతో పోలీసుల మైండ్ బ్లాంక్ అయ్యింది. నగదు ఎంత ఉందా అని లెక్కించి చూస్తే రూ.9.70 లక్షలుగా లెక్క తేలింది. అయితే బ్యాగులో ఇతరత్రా వివరాలేవీ కనిపించనట్లు తెలిసింది. భారీగా డబ్బు, నగలు ఉండటం, పదిరోజులుగా రైల్వేస్టేషన్‌లోనే బ్యాగ్ ఉండటంతో పోలీసులు దీనిపై కేసు నమోదు చేశారు. ఆ బ్యాగ్ ఎవరిది, ఆ నగదు, బంగారాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నారనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు. స్మగ్లర్ల పనా అనుకుంటే పది రోజుల పాటు అక్కడే ఉండదుగా అనే అనుమానాలు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ కోణాల్లో పోలీసుల దర్యాప్తు జరుగుతోంది. మరోవైపు రైల్వే డీఐజీ బి.సత్య ఏసుబాబు ఆదేశాలతో ఈ తనిఖీలు చేపట్టినట్లు విజయవాడ రైల్వే పోలీసులు తెలిపారు.

## వైసీపీకి దెబ్బ మీద దెబ్బ..

**కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్‌పై బుధవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి 25మంది కౌన్సిలర్లు హాజరు కాగా.. ఛైర్ పర్సన్‌తో పాటు వైసీపీ 11మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు.**

ఆంధ్రప్రదేశ్: ఏపీలో విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. అధికారానికి దూరం కావటంతో ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడారు. అలాగే చాలాచోట్ల ద్వితీయ శ్రేణి నేతలు కూడా తమ దారి తాము చూసుకుంటున్నారు. కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కూడా గోడ దూకుతూ ఉండటంతో ఇప్పటికే పలు కార్పొరేషన్లు. మున్సిపాలిటీలను వైసీపీ కోల్పోయింది. తాజాగా మరో మున్సిపాలిటీ వైసీపీ చేజారింది. కదిరి మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ మీద పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది.

ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అధికారం కోల్పోయిన తర్వాత పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు



వైసీపీని వీడుతున్న సంగతి తెలిసిందే. వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి జంప్ అవుతూ ఉండటంతో ఇప్పటికే పలు కార్పొరేషన్లను, మున్సిపాలిటీలను వైసీపీ కోల్పోయింది. తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీ వైసీపీ చేజారింది. కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నిసాపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో కదిరి మున్సిపాలిటీని కూడా వైసీపీ కోల్పోయింది. కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్‌పై బుధవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి 25మంది కౌన్సిలర్లు హాజరు కాగా.. ఛైర్ పర్సన్‌తో పాటు వైసీపీ 11మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. కోరం ఉండటం... హాజరైన మొత్తం 25మంది అవిశ్వాసానికి మద్దతివ్వడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో కదిరి మున్సిపల్ ఆఫీసు వద్ద పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు.

మరోవైపు కదిరి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం నెగ్గటంతో టీడీపీ శ్రేణులు టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్.. ప్రజాస్వామ్యయుతంగానే అవిశ్వాసం జరిగిందన్నారు. కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్ నజీమున్నిసా అవినీతికి పాల్పడ్డారని.. కదిరిలో అభివృద్ధి లేదని ఆరోపించారు. అందుకే వైసీపీ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారన్న కందికుంట వెంకటప్రసాద్.. కదిరి అభివృద్ధి కోసమే అవిశ్వాసం పెట్టినట్లు తెలిపారు. త్వరలో అందరికీ ఆమోదకరంగా ఉండేలా మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటామని వెల్లడించారు.

ఏప్రిల్ 28న విశాఖ మేయర్ ఎన్నిక

మరోవైపు విశాఖపట్నం మేయర్ పీఠం వైసీపీ చేజారిన సంగతి తెలిసిందే. విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఇటీవల నెగ్గింది. దీంతో హరి వెంకట కుమారిని మేయర్ పదవి నుంచి తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఈ ఆదేశాలు అమలులోకి వస్తాయని అందులో పేర్కొంది. విశాఖ మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి 2/3 వంతు సభ్యులు అనుకూలంగా ఓటు వేయటంతో తీర్మానం నెగ్గింది. 110 మంది సభ్యుల్లో 74 మంది తీర్మానానికి మద్దతుగా ఓటేశారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గగా.. విశాఖ మేయర్ పదవి నుంచి హరి వెంకట కుమారిని తొలగిస్తూ ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మరోవైపు విశాఖ మేయర్ పదవికి ఏప్రిల్ 28న ఎన్నిక నిర్వహించనున్నారు.

# ప్రమోటర్ల జూమ్ కాల్‌తో మరిన్ని సందేహాలు!

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉర్సా క్లస్టర్‌కు విశాఖలో 60 ఎకరాల భూమిని కేటాయించడం వివాదాస్పదమైంది. ఎకరా 99 పైసలకే ఇచ్చారంటూ ఆరోపణలు, విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే, ఉర్సా క్లస్టర్ మాత్రం ఎకరా కోటి రూపాయల చొప్పున 3.5 ఎకరాలు, ఎకరా 50 లక్షల చొప్పున మిగిలిన భూమిని తీసుకున్నామని తెలిపింది. దీనిపై అనుమానాలు నివృత్తి చేసేందుకు జూమ్ కాల్ నిర్వహించగా, మరిన్ని ప్రశ్నలు తలెత్తాయని నెటిజన్లు అంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఆకర్షణకు టీడీపీ కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పరిశ్రమలను ఆకర్షించేలా పారిశ్రామిక విధానాలు, అనుమతుల మంజూరులో జాప్యం లేకుండా చూడటం వంటి చర్యలు తీసుకుంటుంది. అయితే ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఓ నిర్ణయం.. వివాదంగా మారింది. దీనిపై ప్రతిపక్షం వైసీపీ నుంచి అనేక ఆరోపణలు రాగా.. సోషల్ మీడియా నెటిజనం కూడా అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

**ఉర్సా క్లస్టర్స్ వివాదం**

ఇటీవల జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో విశాఖపట్నంలోని కాపులుప్పాడలో 56.36 ఎకరాలు, ఐటీ పార్క్‌లో 3.5 ఎకరాలు కలిపి మొత్తం 60 ఎకరాల భూమిని ఉర్సా క్లస్టర్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ భూ కేటాయింపుపైనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ భూమిని ఎకరానికి 99 పైసలు చొప్పున కేటాయించారంటూ ఏపీ ప్రభుత్వంపై విమర్శలు వచ్చాయి. రూ. 3,000 కోట్ల విలువైన భూమిని అతి తక్కువ ధరకు ఇచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది.

కేవలం 7 నెలల ముందు అమెరికాలో స్థాపించిన కంపెనీకి 60 ఎకరాల భూమి ఎలా కేటాయించారని.. హైదరాబాద్‌లో రెసిడెన్షియల్ ఫ్లాట్‌లో నడుస్తున్న సంస్థను ప్రభుత్వం ఎలా నమ్మిందంటూ ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. అమెరికాలో ఇటీవల రిజిస్ట్రేషన్ అయిన సంస్థకు, అంతగా అనుభవం లేని సంస్థకు భూ కేటాయింపులు అంత హడావిడిగా ఎందుకంటూ కొంతమంది నెటిజనం ప్రశ్నించారు. వారు చేపట్టిన ప్రాజెక్టులు, వారి మొత్తం ఆదాయం, ట్రాక్ రికార్డు చూడకుండా భూకేటాయింపులు ఏమిటని విమర్శలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్ష వైసీపీ కూడా ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించింది.

**వివాదంపై ఉర్సా క్లస్టర్ స్పందన..**

మరోవైపు సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఉర్సా క్లస్టర్ స్పందించింది. సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న విధంగా తాము ఎకరా 99 పైసలకు తీసుకోలేదని ఓ ప్రకటనలో క్లారిటీ ఇచ్చింది. ఎకరా కోటి రూపాయలు చొప్పున 3.5 ఎకరాలు.. ఎకరా 50 లక్షల రూపాయలు చొప్పున 56.5 ఎకరాల భూమిని తీసుకున్నట్లు తెలిపింది. ఉర్సా టీమ్ సభ్యులకు సిలికాన్ వ్యాలీలో 1995 నుంచి సంస్థలను నెలకొల్పిన అనుభవం ఉందని పేర్కొంది. కొత్తగా రిజిస్టర్ అయిన కంపెనీ అయినప్పటికీ అనుభవజ్ఞులైన టీమ్ మెంబర్స్ ఉన్నారంటూ క్లారిటీ ఇచ్చింది.

తమ కంపెనీ అమెరికాలో రిజిస్టర్ అయిన కంపెనీ అని. ద్వారా పెట్టుబడులు పెడుతున్నట్లు ఉర్సా క్లస్టర్‌కు చెందిన సతీష్ అబ్బూరి చెప్తున్నారు. భారత దేశ నిబంధనల ప్రకారం, ఇక్కడ కంపెనీ రిజిస్ట్రేషన్ ఉండాలని చెప్పటంతో, టెంపరరీ అడ్రెస్‌తో రిజిస్ట్రేషన్ చేసామని.. అప్రూవల్ అయిన తరువాత ఆపరేషనల్ ఆఫీస్‌కు వెళ్తామని క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో అనుమానాలు వ్యక్తమవుతూ ఉండటంతో – ఉర్సా క్లస్టర్స్ విషయంలో ఇప్పటి దాకా తలెత్తిన సందేహాలను నివృత్తి చేయడం కోసం ప్రమోటర్లు జూమ్ కాల్ నిర్వహించారు. అయితే ఈ జూమ్ కాల్‌పైనా చక్రవర్తి నలమోతు అనే ఓ నెటిజన్ పలు సందేహాలు వ్యక్తం చేశారు. దీనిపై సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

అది ఉర్సా కాదు.. అర్సా చెప్పిన ఆయన.. కంపెనీ యాజమాన్యంతో అనుమానాల నివృత్తి కోసం కాన్ఫరెన్స్ కాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పారదర్శకంగా కాన్ఫరెన్స్ కాల్ పెట్టి ప్రమోటర్లతో మాట్లాడించడం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. కాన్ఫరెన్స్ కాల్‌లో జే తల్లూరి, సతీష్ అబ్బూరి, ఎరిక్ వార్నర్ అనే ముగ్గురు మాట్లాడారని తెలిపారు, జే తల్లూరి తనను తాను ఒక ప్రమోటర్‌నని పరిచయం చేసుకున్నారని.. తాము ఒక ప్రమోటర్ల గ్రూప్ అని, వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడానికి సిద్ధమని చెప్పారన్నారు. అయితే ఎవరు ఈ పెట్టుబడిదారులు అంటే, పేర్లు చెప్పలేం అన్నారని ట్వీట్ చేశారు. నాన్ డిస్‌క్లోజర్ ఒప్పందం కారణంగా పెట్టుబడి పెట్టే వాళ్ళ వివరాలు చెప్పలేమన్నారని వివరించారు. తను మాత్రం 200 కోట్లు పెట్టుబడి పెడుతున్నానని ఆయన చెప్పారని చక్రవర్తి నలమోతు ట్వీట్ చేశారు.

ఇక కాన్ఫరెన్స్ కాల్‌లో మాట్లాడిన సతీష్ అబ్బూరి.. అర్సా క్లస్టర్ భారత దేశంలో కొత్తగా స్థాపించిన కంపెనీ చెప్పారని.. అమెరికాలోని పేరెంట్ సంస్థ పేరేంటి అని అడిగితే, అక్కడ కూడా అర్సా క్లస్టర్ అనే పేరుతోనే రిజిస్టర్ అయిందన్నారని తెలిపారు. " అమెరికాలోని అర్సా క్లస్టర్ ఎప్పుడు స్థాపించారు అంటే అది కూడా స్టార్ట్ అప్ అనీ, సంవత్సరం కిందే స్థాపించామని చెప్పారు. మీ వెబ్‌సైట్ ఏంటి అని అడిగితే %బతీయిఎశ్రీశీబ౦.ఎశీ౯% అన్నారు. అదేంటి మీ కంపెనీ పేరు అర్సా క్లస్టర్ కదా అని అడిగితే కన్విన్సింగ్ సమాధానం రాలేదు"' అంటూ ట్వీట్ చేశారు.

"మీరు ప్రభుత్వ భూమి లీజుకి తీసుకుంటున్నారా కొంటున్నారా అంటే, ఎకరం 50 లక్షలకు కొంటున్నాం అన్నారు. అక్కడ ధర ఎకరం 50 కోట్లు లేదని చెప్పారు. ఎంవోయూ బయటపెట్టమని అడిగితే, ప్రభుత్వాన్ని అడిగి చేస్తామన్నారు. మీరు కేశినేని చిన్ని కలిసి చదువుకున్నారా, అని అడిగితే, కాదు నాకు సీనియర్ అని చెప్పారు. కేశినేని నాని ఆరోపించినట్లు మీరు పార్టనర్‌లా అని అడిగితే, కాదన్నారు. అక్కడితో కాల్ ముగిసింది" అని చక్రవర్తి నలమోతు అనే నెటిజన్ ట్వీట్ చేశారు.

అనుమానాలు నివృత్తి చెయ్యడానికి జూమ్ కాల్ పెట్టడం అభినందనీయమే కానీ.. ఈ కాల్ అనుమానాలు నివృత్తి చేయకపోగా మరిన్ని ప్రశ్నలు లేవనెత్తిందని నెటిజన్ అభిప్రాయపడ్డారు. ఇండియా సంస్థ వెనుక అమెరికాలో భారీ సంస్థ లేదని స్పష్టమైందని.. వేల కోట్ల పెట్టుబడి పెట్టే భారీ ఇన్వెస్టర్లు ఉన్నారని చెప్తున్నారు కానీ.. ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదన్నారు.

10000 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టే సత్తా ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు చూపలేదని.. అమెరికా కంపెనీ వెబ్‌సైట్ కూడా కేవలం సంవత్సరం క్రితం కొన్నారని.. వెబ్‌సైట్ పేరు కంపెనీ పేరు వేరని ట్వీట్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఎంవోయూను రద్దు చేయాలని.. లేదంటే సంస్థ గురించి లోతుగా అధ్యయనం చేసే ఈ కంపెనీకి భూమి ఇవ్వాలని నిర్ణయించి ఉంటే, వెంటనే మీరు చేసుకున్న ఎంవోయూ కాపీలు.. బ్యాగ్రౌండ్ వెరిఫికేషన్ బయటపెట్టాలని సూచించారు.

## 35 మార్కులగాళ్లని అవమానం నా కూతురికి 580 మార్కులొచ్చాయి..

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ పరీక్షలకు మొత్తం 6,14,459 మంది విద్యార్థులు హాజరుకాగా.. వారిలో 4,98,585 మంది పాసయ్యారు.. మొత్తం 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. పది ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా 93.90 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలిచింది.. కాకినాడకు చెందిన నేహాంజని బాలిక 600/600 మార్కులు సాధించారు. టీడీపీ నేత మహాసేన రాజేష్ తన కుమార్తెకు వచ్చిన మార్కులపై స్పందిస్తూ ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. తమను కొందరు 35 మార్కులగాళ్లు అని అవమానిస్తారని.. కానీ తన కుమార్తెకు ఏకంగా 580 మార్కులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. చదువు విషయంలో తాను పిల్లల్ని ఏ రోజు ఒత్తిడి చేయలేదని.. తాను చెప్పిన ఒకే ఒక్క మాటను తన కుమార్తె సీరియస్‌గా తీసుకుని 580 మార్కుల సాధించినట్లు తెలిపారు. 'నా భార్య నన్ను తిట్టే ఒకే ఒక అంశం పిల్లల్ని చదవమని గద్దించను, తిట్టను అని..కానీ నా కూతురికి ఒకే ఒక మాట చెప్పాను.. హనీ తల్లీ!.. కొందరు మనల్ని "35 మార్కుల గాళ్ళు" అని అవమానిస్తారు.. "నువ్వు తెచ్చుకునే మార్కులు మన ఆత్మగౌరవం నిలబెడతాయి నాన్న" అని మాత్రమే చెప్పాను.. ఆ మాట నా కూతురు సీరియస్ గా తీసుకుంది అనుకుంట.. మేము ఎప్పటినుంచో పడుతున్న అవమానానికి సమాధానం ఇచ్చింది' అన్నారు. తను కాకినాడ సెయింట్ జోసెఫ్ (బ్లూ కాన్వెంట్ )లో చదివేది.. వైసీపీ ప్రభుత్వంలో నాపై జరిగిన హత్య ప్రయత్నాలు, కేసులు, జైలు వలన సొంత ఊరికి కుటుంబంతో




పాటు వచ్చేసాను.. పిల్లల చదువు పాడవుతుందని భయపడ్డాను.. కానీ దేవుడు నా పక్షానే ఉన్నాడని తెలుసుకున్నాను.. నా గ్రామం ఉత్తరకంచిలో పబ్లిక్ స్కూల్ రూపంలో నా కూతురి భవిష్యత్తుని దేవుడు కాపాడారు..

# రాజీవ్ యువ వికాస పథకంలో.. వీరికే ప్రాధాన్యత..

భద్రాద్రి: భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి (బీటీపీఎస్) రైలు మార్గం కోసం భూములు కోల్పోయి పరిహారం తీసుకోని నిర్వాసితులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. వారికి రూ. 4 లక్షల వరకు రుణం, 70 శాతం రాయితీ లభించనుంది. మిగిలిన 30 శాతం జెన్కో చెల్లిస్తుంది. ఈ ఆర్థిక సహాయంతో నిర్వాసితులు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లభిస్తుంది.




భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి (బీటీపీఎస్) రైలు మార్గం ఏర్పాటు కారణంగా భూములు కోల్పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పరిహారం తీసుకోని నిర్వాసితులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నిర్వాసితులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం వల్ల చాలా కాలంగా ఎదురుచూస్తున్న నిర్వాసితులు సొంతంగా ఉపాధి పొంది ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం లభించనుంది. ఇటీవల రాజీవ్ యువ వికాస యోజన కింద అర్హులైన యువత నుంచి దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగానే.. ప్రభుత్వం దీనిపై కసరత్తు ప్రారంభించింది. ఈ స్కీమ్‌కు దరఖాస్తుల ప్రక్రియ ఏప్రిల్ 14వ తేదీతో ముగిశాయి.

మణుగూరు నుండి బీటీపీఎస్‌కు బొగ్గు రవాణా కోసం రైలు మార్గం నిర్మించాలని 2019లో నిర్ణయించారు. ఇందుకోసం సాంబాయిగూడెం, రామానుజవరం, కొండాయిగూడెం గ్రామాలకు చెందిన 104 మంది రైతుల నుండి భూమిని సేకరించారు. అయితే.. తమకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ రైతులు అప్పటి నుండి పరిహారం తీసుకోలేదు. రైతుల నుండి సేకరించిన భూమి చాలా తక్కువగా (5 నుండి 20 గుంటల వరకు) ఉండటంతో ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని ప్రభుత్వం చెబుతూ వస్తోంది. దీనివల్ల రైలు మార్గం పనులు కూడా ఆలస్యమవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించింది. నిర్వాసితులకు రాజీవ్ యువ వికాసం పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించనుంది.

రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న రైలు మార్గం నిర్వాసితులు రూ. 4 లక్షల వరకు రుణం పొందవచ్చు. ఈ రుణంలో 70 శాతం వరకు రాయితీ లభిస్తుంది. మిగిలిన 30 శాతం లబ్ధిదారులు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అయితే.. ఈ 30 శాతం మొత్తాన్ని జెన్కో సంస్థ చెల్లించనుంది. దీని ప్రకారం.. నిర్వాసితులు కోల్పోయిన భూమికి పరిహారంతో పాటు, పునరావాసం మరియు పునస్థాపన (ఆర్అండ్ఆర్) కింద రూ. ఒక లక్ష.. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ. 4 లక్షలు పొందనున్నారు. ఈ ఆర్థిక సహాయంతో నిర్వాసితులు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లభిస్తుంది. భూమిని కోల్పోవడం, పంట లేకపోవడం, పరిహారం తీసుకోకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులకు ప్రభుత్వం ఈ విధంగా చేయూతనిస్తోంది. నిర్వాసితులకు ఆర్థికంగా సహాయం చేయడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్థానిక మండల తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు. ఇంకా ఎవరైనా నిర్వాసితులు దరఖాస్తు చేసుకోని ఉంటే తమకు తెలియజేయాలని ఆయన కోరారు.

## బతుకమ్మ ఉత్సవాలు ఇక్కడే..

**అభివృద్ధి పనులను ప్రారంభించిన హైడ్రా కమిషనర్..**

హైదరాబాద్: బాగ్ అంబర్‌పేట్‌లోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ప్రారంభించారు. వచ్చే బతుకమ్మ నాటికి కుంట సిద్ధమవుతుందని ఆయన తెలిపారు. బతుకమ్మ కుంటకు సంబంధించిన కోర్టు వివాదం మంగళవారం నాడు కొలిక్కి వచ్చిందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ ప్రభుత్వం హైడ్రా లోగోను మార్చి.. నీటిని సూచించేలా కొత్త లోగోను రూపొందించింది. ఈ కొత్త లోగో జలవనరుల ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ.. సంస్థ లక్ష్యాలను మరింత స్పష్టంగా తెలియజేస్తుంది.

హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట్‌లో బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం రానుంది. స్థానికుల ఆకాంక్షలను నెరవేరుస్తూ.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్థానికుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాబోయే



బతుకమ్మ ఉత్సవాల నాటికి కుంటను అన్ని విధాలుగా సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటకు సంబంధించిన కోర్టు వివాదం మంగళవారం నాడు కొలిక్కి వచ్చిందని ఆయన తెలిపారు.

సిటీ సివిల్ కోర్టు చారిత్రక తీర్పునిచ్చింది. బతుకమ్మ కుంట చెరువు కాదు.. ఆ స్థలం నాదే అని కోర్టుకెక్కిన యెడ్ల సుధాకర్ రెడ్డి వాదనలో నిజం లేదని తేల్చి చెప్పింది. యెడ్ల సుధాకర్ రెడ్డి వేసిన సివిల్ సూట్‌ను సిటీ సివిల్ కోర్టు డిస్మిస్ చేసింది. రెవెన్యూ రికార్డులు, విలేజ్ మ్యాప్‌లు, సేటిలైజ్ ఇమేజ్‌లు, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా బతుకమ్మ కుంటపై హైడ్రా తరఫు న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించారు. దాదాపు నెల రోజుల పాటు వాదోపవాదాల అనంతరం సిటీ సివిల్ కోర్టు జడ్జి ఎం. వెంకటేశ్వర రావు బతుకమ్మ కుంటకు ప్రాణం పోస్తూ తీర్పునిచ్చారు. ఈ తీర్పుతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలిగాయి.

యుద్ధ ప్రాతిపదికన ఈ చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి.. సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ చెరువును అభివృద్ధి చేస్తే పరిసర ప్రాంతాలన్నీ ఆహ్లాదకరంగా మారుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పనులకు సహకరించాలని స్థానిక ప్రజలను ఆయన కోరారు. అభివృద్ధి పనులకు తమ పూర్తి సహకారం ఉంటుందని స్థానికులు కమిషనర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా.. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ తన లోగోను మార్చుకుంది. జలవనరులను సూచించేలా కొత్త లోగోను తెలంగాణ ప్రభుత్వం రూపొందించింది. గతంలో ఉన్న లోగో గ్రాండ్‌గా కనిపించగా.. కొత్త లోగో మరింత సరళంగా, అర్థవంతంగా ఉంది. హైడ్రా కార్యాలయం, వాహనాలు , సిబ్బంది యూనిఫాంపై ఈ కొత్త లోగోను ఉపయోగిస్తారని అధికారులు తెలిపారు.

**హైడ్రా కొత్త లోగో..**

కొత్త లోగోలో 'హెచ్' అక్షరంపై నీటి బొట్టును చేర్చారు. ఇది నీటి సంరక్షణ, నిర్వహణకు ప్రాధాన్యతనిస్తుంది. ప్రస్తుతం హైడ్రా తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాకు ఈ కొత్త లోగోనే ప్రొఫైల్ పిక్చర్‌గా ఉపయోగిస్తోంది. హైదరాబాద్ నగర ప్రజలను విపత్తుల నుండి రక్షించడానికి.. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు.. నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కొత్త లోగో జలవనరుల ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ.. సంస్థ లక్ష్యాలను మరింత స్పష్టంగా తెలియజేస్తుంది.

## లులు మాల్ ఆలోచనకు సలాం కొట్టాల్సిందే..

హైదరాబాద్: హైదరాబాదులోని లులు మాల్ ఇంట్లో అవసరం లేని వస్తువుల కోసం ప్రత్యేక బిన్‌లను ఏర్పాటు చేసింది. వాటిని అవసరమైన వారికి అందిస్తారు లేదా రీసైకిల్ చేస్తారు. దీనివల్ల భూమి కాలుష్యం తగ్గడంతో పాటు.. పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు చేకూరినట్లు అవుతుంది.. ఇంత గొప్ప ఆలోచన చేసిన లులు మాల్ యాజమాన్యాన్ని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఒక నెటిజన్ ఎక్స్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సిటీలల్లో షాపింగ్ మాల్స్ అంటే కేవలం కొనుగోళ్లు, తినుబండారాలకే కాదు.. ఇప్పుడు సమాజానికి ఉపయోగపడే మంచి పనులకు కూడా వేదికలవుతున్నాయి. హైదరాబాద్ నడిబొడ్డున కొలువుదీరిన లులు మాల్ ఇందుకు చక్కటి ఉదాహరణ. ఈ మాల్ యాజమాన్యం తీసుకున్న ఓ గొప్ప నిర్ణయం ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది. అదేంటంటే.. మీ ఇంట్లో ఇకపై పనికిరావనుకునే వస్తువుల్ని నేరుగా లులు మాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బిన్స్‌లో వేయొచ్చు.

హైదరాబాద్‌లో చాలామంది తమ పాత బట్టలు, పాడైపోయిన వస్తువుల్ని మున్సిపాలిటీ వాళ్లకిచ్చేస్తారు. లేదంటే.. ఎక్కడైనా పడేస్తారు. దీనివల్ల భూమి కాలుష్యం పెరిగిపోతుంది. అంతే కాదు పర్యావరణం దెబ్బతినడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. దీని వల్ల భవిష్యత్ తరాల వారికి కూడా హానీ కలుగుతుంది. కానీ లులు మాల్ ఆలోచన మాత్రం అద్భుతం అనే చెప్పాలి. మీ ఇంట్లో వాడని పుస్తకాలు, బట్టలు, బొమ్మల్లాంటివి అక్కడ వేస్తే..



వాటిని నిజంగా అవసరమైన పేద ప్రజలకు అందిస్తారు. అంతేకాదు.. పనికిరాని వాటిని రీసైకిల్ కూడా చేస్తారు. దీనివల్ల చెత్త కుప్పలు తగ్గి, భూమి కాలుష్యం నివారించబడుతుంది.

ఒక నెటిజన్ ఎక్స్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. మన ఇంట్లో పనికిరాని వస్తువులు ఉంటే.. లులు మాల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బిన్స్‌లో వేయండి అని చెప్పుకొచ్చారు. ఈ అవకాశం ఈ నెలాఖరు వరకు ఉంటుందని తెలిపారు. ఇలా అనవసరం అనుకున్న వస్తువులను మాల్ యాజమాన్యం.. అవసరం అయిన వారికి ఇచ్చేస్తారన్నారు. దీని వల్ల కాలుష్యం తగ్గుతుందని ఆ వీడియోలో పేర్కొన్నారు.

ఈ వీడియో చూసిన చాలామంది నెటిజన్లు కూడా 'గ్రేట్ ఇనిషియేటివ్', అంటూ లులు మాల్ యాజమాన్యాన్ని ఆకాశానికెత్తేస్తున్నారు. నిజంగానే ఇది గొప్ప విషయం కదా.. మన ఇంట్లో మూలన పడి ఉన్న వస్తువులు ఎవరికో ఒకరికి ఉపయోగపడతాయంటే అంతకన్నా సంతోషం ఏముంటుంది..? లులు మాల్ ఈ మంచి పనిని ఇలాగే కొనసాగిస్తే అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇటీవల హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో అత్యంత ప్రాచుర్యం పొందిన మంజీరా మాల్‌ను లులు మాల్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. లులూ ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్స్ ఈ మాల్‌ను సొంతం చేసుకోవడానికి రూ. 318.42 కోట్ల దివాలా పరిష్కార ప్రణాళికను ఎన్‌సీఎల్‌టీకి సమర్పించింది.

## ఒక్క పూట మాత్రమే విధులు, ఉత్తర్వులు జారీ

తెలంగాణ: తెలంగాణలో పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు తీపికబురు. మండుతున్న ఎండల నేపథ్యంలో వారికి ఒక్క పూట విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన మంగళవారం కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. కార్మిక సంఘాల వినతిపై స్పందించిన ప్రభుత్వం, వాతావరణ పరిస్థితులను బట్టి పని సమయాలు సర్దుబాటు చేయాలని సూచించింది. తెలంగాణలోని పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వారికి ఒక్క పూట విధులు నిర్వహించేందుకు అనుమతించింది. రాష్ట్రవ్యాప్తంగా మండుతున్న ఎండల దృష్ట్యా.. వారిని ఒక్క పూట మాత్రమే విధులు నిర్వర్తించేలా అనుమతించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ సృజన మంగళవారం అన్ని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు పంపారు.



తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక్క పూట విధులకు అనుమతించాలన్నారు. ఇక వారి వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఇటీవల పంచాయతీ కార్మిక సంఘాలు సృజనను కలిసి ఈ విషయంలో వినతి పత్రం సమర్పించిన సంగతి తెలిసిందే. దీనికి స్పందనగా స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పని సమయాలను సర్దుబాటు చేయాలని, ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును పరిరక్షిస్తూ పంచాయతీ పనులు నిరవధికంగా సాగేలా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ఆదేశించారు.

కాగా, తెలంగాణలోని పంచాయతీల్లో సుమారు 50 వేలకు పైగా మల్టీ పర్పస్ వర్కర్లు పని చేస్తున్నారు. వీరు గ్రామ పంచాయతీలో అనేక రకాల పనులు నిర్వహిస్తారు. గ్రామంలో వీధులు శుభ్రం చేయటం, చెత్త సేకరించడం, డంపింగ్ యార్డ్‌కు తరలించడం, డ్రైనేజీలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లడం వంటి పనులు చేస్తారు. నీటి ట్యాంకర్లు, ట్రాక్టర్లు నడపడం, నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించడం, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలలో మొక్కలకు నీరు పోయడం, వాటిని సంరక్షించడం, ఇంటి పన్ను, ఇతర పన్నుల బిల్లులు వసూలు చేయటంతో పాటు గ్రామ పంచాయతీ ఆదేశాల మేరకు ఇతర పనులు కూడా చేస్తారు.

అయితే మల్టీ పర్పస్ వర్కర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. చాలా సందర్భాలలో వీరికి నెలల తరబడి వేతనాలు సకాలంలో అందడం లేదు. తక్కువ సంఖ్యలో సిబ్బంది ఉండటం వల్ల ఒక్కొక్కరిపై పని భారం ఎక్కువగా ఉంటోంది వీరికి గ్రామ పంచాయతీ ఉద్యోగులుగా సరైన గుర్తింపు ఉండటం లేదు. చాలా మంది కార్మికులు ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ వారిని రెగ్యులర్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకోగా.. ఒక్క పూట విధులు నిర్వహించేందుకు అనుమతి ఇచ్చారు.

## గుంతల రోడ్లకు బై బై..

తెలంగాణ: తెలంగాణలో తొలిదశలో 5,189 కిలోమీటర్ల మేర రహదారులను హ్యామ్ విధానంలో అభివృద్ధి చేయాలని అధికారులు గుర్తించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హ్యామ్ రోడ్లు, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం, జాతీయ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణ అంచనాలు సిద్ధం చేయాలని, ఆర్ఆర్ఆర్ భూసేకరణ నష్టపరిహారం వేగవంతం చేయాలని ఎన్‌హెచ్‌ఏఐకి సూచించారు. గుంతల్లేని రహదారుల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హ్యామ్) విధానంలో చేపట్టాల్సిన రహదారుల గుర్తింపు ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. తొలి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 5,189 కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేయాలని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ విషయాన్ని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఉన్నతాధికారులు వివరించారు. సోమవారం సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన కార్యాలయంలో శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందనలతో కలిసి హ్యామ్ రోడ్లు, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం.. జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యామ్ విధానంలో చేపట్టాల్సిన రోడ్ల గుర్తింపు.. వాటి ఎంపికపై విస్తృతంగా చర్చించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తొలి దశలో ఎంపిక చేసిన హ్యామ్ రోడ్ల పూర్తి స్థాయి నిర్మాణ అంచనాలను తక్షణమే సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సంబంధిత కన్సల్టెంట్లను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చిన తర్వాత హ్యామ్ రోడ్లపై మరోసారి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి.. అనంతరం రోడ్ల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తీసుకున్న తర్వాత పనులను ప్రారంభించాలని నిర్ణయించారు. నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించే ప్రక్రియను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు వేగవంతం చేయాలని మంత్రి కోమటిరెడ్డి సూచించారు. అలాగే.. రాబోయే జాతీయ రహదారి ప్రణాళిక 2025-26కు సంబంధించిన ప్రతిపాదనలను కూడా త్వరగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



## వాతావరణ శాఖ హెచ్చరిక..

తెలంగాణ: రానున్న మూడు రోజుల్లో తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు, ఉక్కపోత ఉంటాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ప్రజలు పగటిపూట అత్యవసర పనులుంటే తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.

తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో కాస్త ఉపశమనం పొందిన ప్రజలు, రానున్న మూడు రోజులు తీవ్రమైన వేడిమిని ఎదుర్కోవలసి ఉంటుంది. హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు రానున్న 72 గంటల్లో రాష్ట్రంలో వడగాల్పులు, అధిక ఉక్కపోత ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలపై వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండనుందని వారు తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వృద్ధులు, పిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులు తెలిపారు.

ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో రానున్న మూడు రోజులు తీవ్రమైన ఉక్కపోత, ఎండలు, వడగాల్పులు తీవ్రంగా ఉండనున్నాయి. ఈ నేపథ్యంలో.. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు పగటిపూట అత్యవసర పనులుంటే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇక సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాలను మినహాయించి.. మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడింది. ఈ జిల్లాల్లో కూడా వడగాల్పుల ప్రభావం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

రాత్రిపూట కూడా వాతావరణం వేడిగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అయితే.. రానున్న మూడు రోజుల తర్వాత.. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వర్షాలు వడగాల్పుల నుండి కొంత ఉపశమనం కలిగించవచ్చని భావిస్తున్నారు. అప్పటి వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండటం.. తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.

## అరెస్టుపై స్పందించిన అఘోరీ

తెలంగాణ: పూజల పేరుతో మోసం చేసి బెదిరింపులకు పాల్పడిందనే ఓ మహిళ ఫిర్యాదుతో లేడీ అఘోరీని పోలీసులు అరెస్టు చేశారు. చీటింగ్, బెదిరింపుల కేసులు నమోదు చేసిన మోకిలా పోలీసులు. నేడు కోర్టులో హాజరు పరచనున్నారు. కాగా, తనను జైలుకు పంపినా వర్షిణితోనే ఉంటానని అఘోరి తెగేసి చెబుతోంది. ఇదిలా ఉండగా.. వర్షిణి బలవంతపు పెళ్లి వ్యవహారం కూడా గతంలో చర్చనీయాంశమైంది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన లేడీ అఘోరీ నాగసాధును పోలీసులు మంగళవారం ఉత్తర్‌ప్రదేశ్‌లో అరెస్టు చేశారు. ఆమెతో పాటు ఇటీవల అఘోరిని పెళ్లి చేసుకున్న వర్షిణిని కూడా అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. పూజల పేరిట రూ.10 లక్షలు తీసుకుని మోసం చేసిందని.. అడిగితే బెదిరింపులకు పాల్పడిందని ఓ మహిళ చేసిన ఫిర్యాదు మేరకు మోకిలా పోలీసులు అఘోరీపై చీటింగ్, బెదిరింపుల కేసులు నమోదు చేశారు.



అఘోరిని అరెస్టు చేసిన పోలీసులు నేడు దాదాపు రెండు గంటల పాటు విచారించారు. ఆ తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, అనంతరం కోర్టులో హాజరు పరచారు. అరెస్టుపై స్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడిన అఘోరి.. చట్టం తన పని తాను చేస్తుందని చెప్పారు. తాను పోలీసులకు, కోర్టుకు సహకరిస్తానని వెల్లడించారు. తాను జైలుకు వెళ్ళినా.. తన భార్య వర్షిణి తనతోనే ఉంటుందని తెలిపింది.

బాధిత మహిళ ఫిర్యాదు వివరాల ప్రకారం.. ఆరు నెలల క్రితం లేడీ అఘోరితో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత తరచుగా ఫోన్‌లో సంప్రదిస్తూ వ్యక్తిగత వివరాలు తెలుసుకుని, పూజలు చేస్తే జీవితంలో మేలు జరుగుతుందని నమ్మించింది. పూజ ఖర్చుల పేరిట మొదట రూ.5 లక్షలు, తరువాత మరో రూ.5 లక్షలు లేడీ అఘోరి అకౌంట్లో జమ చేయించిందని బాధితురాలు వెల్లడించింది. ఆ తర్వాత పూజలు చేయకపోగా.. తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వలేదు. చివరకు మోసపోయినట్లు గ్రహించిన అఘోరి పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అఘోరిని అరెస్టు చేశారు.

కాగా, గత కొన్ని నెలలుగా లేడీ అఘోరి, వర్షిణిల వ్యవహారం మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మా కుమార్తెను మాయ మాటలతో లోబరుచుకుని, కేదార్నాథ్‌లో బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని వర్షణి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అంతేకాక, అరెస్టు చేసే ప్రయత్నం చేస్తే ఆత్మహత్య చేసుకుంటామని ఈ జంట ఓ సెల్ఫీ వీడియో ద్వారా హెచ్చరించటమూ ఇటీవల కలకలం రేపింది. తాజాగా అఘోరి అరెస్టుతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది.




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,